జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
శనివారం 21-6-2025


**పెద్దపల్లి జూన్ 20 :**

వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు చేపట్టాల్సిన పారిశుధ్య నిర్వహణ, శుద్ధ జలం సరఫరా చేసేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేయడంతో గ్రామ పంచాయతీ కార్య దర్శులు తలలు పట్టుకుంటున్నారు. పంచాయతీరాజ్ చట్టం 2018 సెక్షన్ 52 ప్రకారం పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్యం, రక్షిత మంచినీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మూడు నెలల పాటు పారిశుధ్య లోపం, కలుషిత నీటి నివారణకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించింది. పంచాయతీల్లో నిధులు లేక సతమతం అవుతున్న కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు ఈ పనులు చేసేది ఎట్లా అని మదన పడుతున్నారు. ఏడా దిన్నర కాలంగా గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికా రుల పాలన నడుస్తున్నది. కేంద్రం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాల్సిన ఎస్ఎఫ్సీ నిధులను విడుదల చేయక పోవడంతో పంచాయతీల్లో పనులు ముందుకు సాగడం లేదు. పెండింగ్ బిల్లులు విడుదల కాక కార్యదర్శులు ఇబ్బందులు పడుతున్నారు. ఆయా పంచాయతీల పేరిట కాగితాల్లో నిల్వ ఉన్న నిధులను సద్వినియోగం చేసుకునేందుకు కార్యదర్శులు చెక్కులు రాస్తున్నా కూడా రెండేళ్లుగా ఆ బిల్లులు పాస్ కావడం లేదని చెబుతు న్నారు. 50 వేల రూపాయలలోపు గల చిన్న చిన్న బిల్లులే ఐదారు నెలల్లో పాస్ అవుతున్నాయని, అంతకు మించితే పాస్ కావడం లేదని తెలుస్తున్నది.

6 లో..

# ఆదేశాలు సరే.. నిధులేవి?



- పంచాయతీలను వేధిస్తున్న నిధుల కొరత - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేయని నిధులు - వానాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆదేశాలు - తలలు పట్టుకుంటున్న కార్యదర్శులు

### ఆగస్టు 15 నాటికి భూ భారతి దరఖాస్తులను

## పూర్తి స్థాయిలో పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**భూ భారతి చట్టం అమలు పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), జూన్-20:-

ఆగస్టు 15 నాటికి భూ భారతి దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష భూ భారతి చట్టం అమలు పై అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

మిగతా 3లో...



2

### సీజనల్ వ్యాధుల నియంత్రణకు

## ప్రణాళికాబద్ధంగా చర్యలు

**- జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

**-జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**

**జగిత్యాల్ టౌన్,జూన్ 20, (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా లింగంపేట్ గ్రామంలో శుక్రవారం రోజున పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్. సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నిరోధించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు .రాబోయే 3 నెలల పాటు పారిశుధ్య నిర్వహణను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పారిశుద్ధ్య కమిటీలలో వైద్య శాఖ సిబ్బంది భాగస్వామ్యం చేయాలని అన్నారు. ఆశా కార్యకర్తల దగ్గర అన్ని విధాల మందులు జ్వరం దగ్గు సీజనల్ వ్యాధులు సంబంధించి ప్రజలకు అవసరమైన మేర అందించాలని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం గ్రామాలలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని,డ్రైనేజీలలో ఆయిల్ బాల్స్ వేయాలని అన్నారు.ప్రతి శుక్రవారం గ్రామంలో 30 ఇండ్లు తిరిగి పూర్తి స్థాయిలో డ్రై డే పాటించేలా చూడాలని,



గ్రామాలలో రెగ్యులర్ గా ఫాగ్గింగ్ చేయాలని అన్నారు .జూన్ 25 నాటికి జిల్లాలోని అన్ని మండలాల్లో ఆర్.ఎం.ఓ లు సీజనల్ వ్యాధులకు అందించాల్సిన వైద్యం పట్ల సమావేశాలు నిర్వహించాలని వైద్యశాఖ అధికారులు స్థానిక సంస్థల అధికారులతో సమన్వయం చేసుకుంటూ గతంలో అధికంగా కేసులు వచ్చిన ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి శిశు మందిర్ పాఠశాల కు టెలివిజన్ బహూకరణ

**కోరుట్ల జూన్ 20 ప్రజాజ్యోతి ప్రతినిధి:** మహిళా లయన్స్ క్లబ్ కోరుట్ల కోటి నవదుర్గ వారి ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం క్లబ్ అధ్యక్షురాలు లయన్ పోతని శ్రీ లత స్వయంగా పాఠశాలకు వచ్చి ఆన్రైడ్ టెలివిజన్ ను అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు పోతని శ్రీ లత మాట్లాడుతూ ఇలాంటి శిశు మందిరాలు ఎంతో అభివృద్ధి చేయాలని, వీటిలో చదువులతో పాటు మన దేశ సంస్కృతి సంప్రదాయాలతో బాటు దైవ భక్తి మరియు దేశ భక్తి కూడా నేర్పిస్తారని మన దేశానికి ఉత్తమ పౌరులను అందించడంలో ఎంతో ముందుంటారని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న లయన్స్ క్లబ్ మాజీ జిల్లా గవర్నర్ అనంతుల శివ ప్రసాద్, మాట్లాడుతూ సదాచారం తో కూడిన విలువలు కూడిన విద్యను అందిస్తూ శిశు మందిరాలు ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దుతూ దేశ అభివృద్ధిలో భాగం



చేస్తున్నారని కొనియాడారు. పూర్వ విద్యార్థి, ప్రస్తుత పాఠశాల సలహా సమితి సహ సంయోజకులు ప్రస్తుత లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ అయిన పోతని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో ఎల్లప్పుడూ తన వంతు కృషి ఉంటుందని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను అని చెప్పారు.

# మిషన్ భగీరథ పైపులైన్ల ఏర్పాటు సమయంలో దెబ్బతిన్న సి.సి. రోడ్డుల ను మరమ్మతు చేయాలి

**- మున్సిపల్ మేనేజర్ కు వినతి పత్రం- సామాజిక కార్యకర్త ముహమ్మద్ ఫసియుద్దీన్**

**కోరుట్ల,జూన్ 20 ప్రజాజ్యోతి ప్రతినిధి:** కోరుట్ల పట్టణంలోని 18వ వార్డు కాల్వగడ్డ – సంగెం ప్రాంతంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ ఏర్పాట్ల సమయంలో దెబ్బతిన్న సి.సి. రోడ్డు లను మరమ్మతు చేయాలని సామాజిక కార్యకర్త మొహమ్మద్ ఫసియుద్దీన్ మున్సిపల్ మేనేజర్ ను ఫిర్యాదు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం వచ్చినందున అట్టి రోడ్లు మరింతగా ధ్వంసమై, ప్రమాదాలు గురయ్యా అవకాశాలు ఉన్నందున అట్టి రోడ్లను వెంటనే మరమ్మత్తు చేసి ఎలాంటి నష్టం జరగకుండా



చూడాలని మున్సిపల్ అధికారులను కోరారు.

# నీటి పారుదల శాఖ అధికారులతో, భూసేకరణ అధికారులతో సమీక్ష న మావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**జగిత్యాల్,జూన్ 20, (ప్రజాజ్యోతి) :** జగిత్యాల జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ లో సాగునీటి సమస్యలు ఉండకూడదు. జగిత్యాల జిల్లాలో వివిధ స్థాయిలలో పెండింగ్ లో ఉన్న నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ, పునరావాసం పనులని వేగవంతంగాపూర్తి చేయాలని సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ భూసేకరణ ,శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు సంబంధించిన పెండింగ్ పనులతో పాటు ఇతర



ప్రాజెక్టుల కింద ఉన్న మిగిలిన భూసేకరణ పనులని సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. వర్షా కాలం భారీ వర్షాలు కురవక ముందే అన్ని కాలువల రిపేర్ మరమ్మతు పనులని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టరు బి. ఎస్.లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ , జిల్లా ఇరిగేషన్ అధికారి, రమేష్, ఈ ఈ లు, డీ ఈ లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల పట్టణంలో తప్పిన ప్రమాదం



**జగిత్యాల, జూన్ 20,(ప్రజాజ్యోతి):** మద్యం మత్తులో కారు ను నడిపిన యువకుడు, అతి వేగంతో బైపాస్ రోడ్డులోని సాయిబాబా ఆలయం వద్ద డివైడర్ ఎక్కి చెట్టును ఢీకొని ఆగిపోయిన కారు, ఎదురుగా ఎవరు రాకపోవడంతో తప్పిన ప్రమాదం, కారు డ్రైవ్ చేస్తున్న యువకునికి గాయాలు., ఆసుపత్రికి తరలింపు..

# నూకపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో స్థల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్



**జగిత్యాల, జూన్ 20,(ప్రజాజ్యోతి):** 2025 జూన్ 20 శుక్రవారంరోజున జగిత్యాల జిల్లా నూకపల్లి అర్బన్ కాలనీలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడి కేంద్రం, ప్రభుత్వ పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్) కోసం శుక్రవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ స్థల పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్లను కేటాయించిన లబ్దిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలి. అంగన్వాడి, పాఠశాల, ఆరోగ్య కేంద్రం వంటి సదుపాయాల ఏర్పాటుతో ప్రజలకు నాణ్యమైన సేవలు అందుబాటులోకి వస్తాయి" అని పేర్కొన్నారు. స్థల పరిశీలన సమయంలో కలెక్టర్ సంబంధిత అధికారులతో చర్చించి, అవసరమైన ప్రణాళికలను రూపొందించి, పనులను తక్షణమే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డబుల్ బెడ్‌రూమ్ పీడీ ప్రసాద్, ఇంజినీరింగ్, ఇతర సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేయ దేవాలయంలో సత్సంగ్ రెండవ వార్షికోత్సవ వేడుకలు

**జగిత్యాల్ టౌన్,జూన్ 20, (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని



శ్రీ భక్త మార్కండేయ దేవాలయ ప్రాంగణంలో శుక్రవారం రోజున సాయంత్రం సత్సంగ్ సభ్యులచే సత్సంగం యొక్క రెండవ వార్షికోత్సవం శుక్రవారం సాయంత్రం గోధులి వేల ఘనంగా జరిపారు ఈ కార్యక్రమంలో భజనలు,కీర్తనలు, సంస్కృత శ్లోకాలతో ఆలయం మార్మోగింది. ఈ కార్యక్రమంలో సత్ సంఘ్ సభ్యులు ఆలయ అధ్యక్షుడు భోగ గంగాధర్ కార్యవర్గం, సత్సంగం నిర్వాకుడు ఆకుబత్తిని (గౌరి ) శ్రీనివాస్ సత్సంగం సభ్యులు, మాతలు,సామాజిక కార్యకర్త, తవుటు రాంచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లను కలిసిన జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ నూతన కార్యవర్గం



**జగిత్యాల టౌన్, జూన్ 20,(ప్రజాజ్యోతి):**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం ఇటీవల ఎన్నికవగా శుక్రవారం టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నూతన అధ్యక్షులు ద్యావర సంజీవ రాజు, ప్రధాన కార్యదర్శి మేన్నేని రవీందర్ రావు, కోశాధికారి మేన్నేని శ్రీనివాస్ రావు ల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ , అదనపు కలెక్టర్ బి. ఎస్ లత లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బి ఎస్ లత లు ఫెడరేషన్ జిల్లా నూతన కమిటీ కి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఫెడరేషన్ నాయకులు వారికి మూడవ మహాసభల జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఆముద లింగారెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రేణికుంట శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు రాగం రమేష్, పిప్పరి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి అనంతుల కాంతారావు, కార్యవర్గ సభ్యులు మాణిక్యం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యంపేటలో ఇందిరమ్మ ఇళ్ళకు భూమి పూజ

**మల్లాపూర్ జూన్20, ప్రజాజ్యోతి:**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిబంధనల



ప్రకారం లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోవాలని కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ముత్యంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిబంధనల ప్రకారం లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోవాలని సూచించారు. లబ్ధిదారులు ఎవరికి కూడ ఎలాంటి రూపాయలు ఇవ్వవద్దని అన్నారు. ఎవరైనా అధికారుల పేరు కానీ, నాయకుల పేరు కాని చెప్పి డబ్బులు అడిగితే తమని సంప్రదించండి అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి, మాజీ ఉపసర్పంచ్ అల్లూరి మహేష్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ వాకిటి భూమారెడ్డి,అల్లూరి శ్రీనివాస్ రెడ్డి,కొముల రాజారెడ్డి,బొల్లం రఘువర్ధన్,ముసుకు శ్రీనివాస్ రెడ్డి,తేలు సాయికుమార్,బొల్లం పవన్,సుద్దాల ఆశన్న,వాకిటి వెంకటరెడ్డి తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ

**బీర్ పూర్, జూన్ 20,( ప్రజాజ్యోతి):**



తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల బీర్ పూర్ లో విద్యార్థులకు పాఠ్యపుస్తకలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, లైబ్రేరియన్ అధ్యాపక బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# భవిత సెంటర్ లను సమర్థవంతంగా నిర్వహించిలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-జూలై చివరి నాటికి భవిత సెంటర్ లలో మౌలిక సదుపాయాల కల్పన పూర్తి**

**-భవిత సెంటర్ లో కనీసం 15 మంది దివ్యాంగ పిల్లలు ఉండాలి**

**-పిల్లల రవాణా కోసం అవసరమైతే ఆటో, ఇతర వాహనాల ఏర్పాటు**

**-భవిత సెంటర్ నిర్వహణ పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూన్-20:-**
దివ్యాంగ విద్యార్థులు చదువుకునే భవిత సెంటర్లను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష భవిత సెంటర్ నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతి భవిత సెంటర్లో అందుబాటులో ఉన్న విద్యార్థుల సంఖ్య, వసతులు, చేయాల్సిన మరమ్మత్తులు , తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, దివ్యాంగులైన పిల్లలకు బోధన అందించే భవిత సెంటర్ లలో అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టి జూలై చివరి నాటికి పూర్తి చేయాలని అన్నారు. భవిత సెంటర్ లలో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉందని, ప్రతి కేంద్రం దగ్గర విద్యార్థుల సంఖ్య పెరగాలని, అవసరమైతే విద్యార్థుల రవాణా కోసం ఆటో ఏర్పాటుకు నిధులు కూడా మంజూరు చేస్తామని, ప్రతి భవిత కేంద్రంలో 15 కంటే తక్కువ ఉండటానికి వీలు లేదని అన్నారు. ప్రతి సెంటర్ ను 5 నుంచి 10 లక్షలు ఖర్చుచేసి బాగు చేస్తున్నామని, భవిత సెంటర్ కు వచ్చే దివ్యాంగులైన పిల్లలలో స్పష్టమైన మార్పు కనిపించాలని, వినూత్న పద్ధతిలో దివ్యాంగ పిల్లలకు అర్థమయ్యేలా బోధన చేయాలని అన్నారు. ప్రతిరోజు భవిత సెంటర్ లలో విద్యార్థుల హాజరు శాతం, ఎటువంటి ఆక్టివిటీస్ చేస్తున్నారో వివరిస్తూ వాట్సాప్ గ్రూప్ లో పోస్ట్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 నాటికి భూ భారతి దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**భూ భారతి చట్టం అమలు పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), జూన్-20:-**
ఆగస్టు 15 నాటికి భూ భారతి దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష భూ భారతి చట్టం అమలు పై అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ భూ భారతి చట్టం క్రింద జిల్లాలోని రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో మొత్తం మీద దాదాపు 15 వేల వరకు వివిధ భూ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని, వీటిలో సాధా బైనామా దరఖాస్తులను పక్కన పెడితే 10 వేల దరఖాస్తులు ఉంటాయని, రాబోయే 45 రోజుల వ్యవధిలో వీటిని పరిష్కరించేలా కార్యచరణ అమలు చేయాలని అన్నారు. ప్రతి దరఖాస్తు పరిష్కారానికి మండలంలో తహసిల్దార్ బాధ్యత వహించాలని, ఏం దరఖాస్తు కూడా నోటిస్ లేకుండా పరిష్కరించవద్దని, ప్రోసిడ్యూరల్ ల్యాప్స్ చేయవద్దని అన్నారు. అధికారులు మానవతా దృక్పథంతో పని చేయాలని, అనవసరంగా దరఖాస్తులను తిరస్కరించవద్దని, భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వీలైనంతగా వరకు దరఖాస్తు పరిష్కారానికి మొగ్గు చూపాలని అన్నారు. ప్రతి మండలంలో పెండింగ్ ఉన్న భూ భారతి దరఖాస్తుల సంఖ్య ఆధారంగా జూన్ 23 నుంచి ఆగస్టు 14 వరకు రోజుకు ఎన్ని పరిష్కారం కావాలి, ఎన్ని బృందాలనం ఏర్పాటు చేసుకోవాలో ప్లాన్ చేసుకోని, అందుకు అనుగుణంగా బాధ్యతలను సిబ్బంది కేటాయించాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులకు మనం పరిష్కారం చూపలేని పక్షంలో దానికి గల కారణాలను తెలియజేస్తూ స్పష్టంగా జవాబు రాయాలని, దరఖాస్తుదారుని కార్యాలయాల చుట్టూ తిప్పుకునే ధోరణి ఉండవద్దని అన్నారు. ప్రతి మండలంలో తిరస్కరించిన దరఖాస్తులు వాటికి గల కారణాలను తెలియజేస్తూ ఎక్సెల్ షీట్ తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలు జర్గకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం మండలాల వారీగా భూ భారతి చట్టం దరఖాస్తుల పరిష్కారానికి అనుసరించే కార్యచరణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, ఎ ఓ శ్రీనివాస్ , సి సెక్షన్ సూపర్డెంట్ ప్రకాష్ తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## యాదగిరిగుట్ట,స్వర్ణగిరి, భద్రకాళి ఆలయం యాత్రకు ప్రత్యేక బస్ సౌకర్యం

**హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ రవీంద్రనాథ్**



**జమ్మికుంట,జూన్ 20 (ప్రజాజ్యోతి ):** యాదగిరిగుట్ట,స్వర్ణ గిరి భద్రకాళి ఆలయంలకు యాత్రకు హుజురాబాద్ ఆర్టీసీ డిపో నుండి సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం ఈనెల 27న కలదని హుజురాబాద్ కి చేరుకోబడునని హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ ఓ ప్రకటన లో తెలిపారు. హుజురాబాద్ డిపో నుండి ఉదయం 4:00 గంటలకు బయలుదేరి సాయంత్రం 5:00 గంటలకు ఉంటుందని అన్నారు. ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సూపర్ లగ్జరీ బస్సుకు చార్జి పెద్దలకు రూ.1000/- , పిల్లలకు రూ.600/- గా నిర్ణయించబడినదని వాటర్, అల్పాహారం సౌకర్యం ఉంటుందని అన్నారు . అడ్వాన్స్ బుకింగ్ కొరకు ఈక్రింది ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు. 9959225924, 9704833971, 9247159535, 944140 4841 కి ఆన్లైన్ రిజర్వేషన్ సౌకర్యం కుడా ఉన్నదని, ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎం సూచించారు.

## పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ క్యాంపు ను నద్వినియోగం చేసుకోవాలి

**.....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), జూన్-20:** పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ క్యాంపు ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం మంథని మండలం బట్టుపల్లి గ్రామంలో నిర్వహించిన పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గిరిజనుల వికాసానికి సామాజిక ఆర్థిక అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమం రూపొందించిందని అన్నారు. బట్టుపల్లి గ్రామంలో నేడు జరుగుతున్న ప్రత్యేక క్యాంపులో ప్రజల నుంచి ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, జన్ ధన్ బ్యాంక్ అకౌంట్ , నరేగా జాబ్ కార్డు, మొదలగు వివిధ పథకాల కోసం దరఖాస్తుల స్వీకరించి అర్హులైన వారందరికీ అందిస్తామని అన్నారు. ప్రభుత్వానికి సంబంధించి ప్రతి కార్యక్రమం సాక్షి రేషన్ పద్ధతిలో గిరిజన ఆదివాసులందరికీ అందించేందుకు ప్రభుత్వం పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమం అవగాహన క్యాంప్ ఏర్పాటు చేశామని, ప్రజలు ఈ క్యాంప్ ను వినియోగించుకుని ప్రభుత్వం అందించే వివిధ పథకాలకు తమ దరఖాస్తులను సమర్పించి అర్హులైన వారు లబ్ధి పొందాలని కలెక్టర్ కోరారు.పోడు భూముల పట్టాలు ఉన్న గిరిజన ఆదివాసీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇందిరా గిరిజన సౌర వికాసం పథకం కింద ఉచితంగా సౌర విద్యుత్ మోటార్, డ్రిప్ సౌకర్యం ఆరు లక్షల రూపాయలు ఖర్చు చేసి అందిస్తున్నారని, దీనికోసం కనీసం 5 ఎకరాల భూమి ఉండాలని, మన జిల్లాలో అంత విస్తీర్ణంలో ఒక్కరి దగ్గరే పోడు భూములు లేనందున, 2,3 గిరిజన రైతులు కలిసి వస్తే సంయుక్తంగా 5 ఎకరాల బ్లాక్ తయారు చేసి ఈ పథకం వర్తింప చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రేని హాస్పిటల్ కు డిఎం హెచ్ఓ తనిఖీ





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూన్ 20:** స్థానిక ప్రైవేట్ రేని హాస్పిటల్ యాజమాన్యం రిజిస్ట్రేషన్ రెన్యువల్ కు దరఖాస్తు చేసుకోగా శుక్రవారం డి ఎం హెచ్ ఓ అన్న ప్రసన్నకుమారి తనఖి చేశారు. ఈ తనఖీలలో ఆస్పత్రి నందు ఎక్స్ పైర్డ్ అయిన ఎమర్జెన్సీ మందులు ఎక్స్ రే రూ%శీ% యందు ఎక్స్ పైర్డ్ అయిన ఓఆర్ఎస్ ప్యాకెట్స్ ను గుర్తించడం జరిగినది అని అన్నారు. అందుకుగాను నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. ఎమర్జెన్సీ రూమ్ యందు అబ్జర్వేషన్ కోసం పేషంట్ కేస్ షీట్ లు మెయింటైన్ చేయడం లేదు అని అన్నారు. డాక్టర్ ల పేర్ల పట్టిక యందు వున్న డాక్టర్లు వారి కన్సల్టెంట్ సమయం లో ఆసుపత్రి యందు అందుబాటులో ఉండాలని సూచించారు. వీటిని సరిచేసుకోవాలని. అపుడే రెన్యువల్ దరఖాస్తు పరిశీలిస్తాం అని అన్నారు.

## ఎస్సీ ఎస్టీల సమస్యలు పరిష్కరించాలి

**ఎస్సీ ఎస్టీ జర్నలిస్ట్ అసోసియేషన్**

**నాయకులు ఆరెల్లి మల్లేష్, దుర్గం నగేష్**



**ఎన్టిపిసి,(ప్రజా జ్యోతి), జూన్ 20:** ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కరించాలని ఎస్సీ ఎస్టీ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఆరెల్లి మల్లేష్ , దుర్గం నగేష్ జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ను కోరారు. ఈ మేరకు శుక్రవారం వడ్డేపల్లి రామచందర్ జన్మదిన సందర్భంగా వారు ఎన్టిపిసి మిలీనియం గెస్ట్ హౌస్ జ్యోతిభవన్లో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూస్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలైనా దేశంలో, రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీలపై హత్యలు, అత్యాచారాలు దాడులు ఇంకా జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీలు అనేక సమస్యలతో బాధపడుతున్నారని వివరించారు. ఎస్సీ ఎస్టీ అనగారిన వర్గాల ప్రజలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎదిగేందుకు కృషి చేయాలని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి పదవులు జాతీయస్థాయిలో మరెన్నో పదవులు పొందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుషనపల్లి సాయికుమార్ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీలో స్పాట్ అడ్మిషన్స్

**-ప్రిన్సిపాల్ ఇలయ్య**



**ఇల్లందకుంట,జూన్20( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలం టేకుర్తి మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్ కోసం సోమవారం విద్యార్థులు హాజరు కావాలని ప్రిన్సిపాల్ ఐలయ్య తెలిపారు. 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు మిగిలిన సీట్ల కోసం స్పాట్ అడ్మిషన్ పొందాలని అన్నారు. బాలికలకు హాస్టల్ సౌకర్యం ఉందన్నారు. ఇంటర్ లో ఎంపీసీ బైపిసి సీఈసీ గ్రూపులతో పాటువృత్తి విద్య కోర్సులు బ్యూటీ, వెరీ నైస్ ఐటీ మీడియా కోర్సులు కలవు. ఇతర వివరాలకు 9492216333 సంప్రదించగలరని తెలిపారు.

## ప్రైవేట్ టు పాఠశాలల బస్సులు మా ఊరికి రావద్దని అడ్డుకున్న గ్రామస్తులు



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 20:** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఉషన్న పల్లె గ్రామ ప్రజలు మా ఊరికి ప్రైవేటు పాఠశాలల బస్సులు రావద్దని హెచ్చరిస్తూ అడ్డుకు నీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య మండల విద్యాధికారి సిరిమల మహేష్ కు సమాచారం అందించారు వెంటనే స్పందించిన వీరు వెళ్లి పాఠశాలకు బస్సులు నడిపించేందుకు అనుమతుందా బస్సులు ఫిట్నెస్ గా ఉన్నాయా అని డ్రైవర్ను అడిగారు లేవని జరపడంతో మరోసారి ఫిట్నెస్ లేని అనుమతి లేని బస్సులో నడిపిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటూ పాఠశాలల అనుమతిని రద్దు చేస్తామని హెచ్చరించారు అన్ని సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లల్ని చదివించాలని విద్యార్థుల తండ్రి దండులకు సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

**మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 20:**
కాల్వ శ్రీరాంపూర్ ఓదెల మండలాలలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ శుక్రవారం పరామర్శించి సంతాపం వెలబుచ్చారు ఈయన వెంట ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ మాజీ సర్పంచ్ క లి మోద్దీన్ మాజీ ఎంపీటీసీ రావి సదానందం తదితరులు ఉన్నారు.

## నేర పరిశోధన దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలి

**దివ్యాంగులు ఉపకరణాల కోసం ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు గడువు జూన్ 27 వరకు పొడగింపు.**

**జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాల్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూన్ 20:**దివ్యాంగులు ఉపకరణాల కోసం ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు గడువు జూన్ 27 వరకు పొడగించడం జరిగిందని జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని దివ్యాంగుల సౌకర్యార్థం సాంకేతిక పరిజ్ఞానంతో ఆధునీకరించిన ఉపకరణాలతో పాటు సాంప్రదాయకమైన ఉపకరణాలను రాష్ట్ర ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో అర్హులైన దివ్యాంగులకు 2025-26 సంవత్సరానికి ఉచితంగా పంపిణీ చేయుటకు తెలంగాణా వికలాంగుల సహకార సంస్థ, హైదరాబాదు వారి ద్వారా అందించుటకుఆదేశాలు జారీచేయబడ్డాయతెలిపారు.పెద్దపల్లిజిల్లాలోనిదివ్యాంగులుఇట్టిఅవకాశాన్ని సద్వినియోగంచేసుకునేందుకు **https://tsobmms.cgg.gov.in** అనువ వెబ్ సైట్ నందు జూన్ 27 లోపు అన్ని ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన దివ్యాంగులకు ఉచితముగా ఉపకరణాలుపంపిణి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## పాఠశాలలో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**మంథని మండలంలోని పలు గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), జూన్-20:**పాఠశాలలో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం మంథని మండలంలోని పలు గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు.మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మంథని లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బాలికలు, జే.బి.ఎస (జూనియర్ బాయ్స్ స్కూల్)లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలకు కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి బోధన చేయాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలకు వచ్చే పిల్లలందరికీ పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలని అన్నారు. పిల్లల హాజరు రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని అన్నారు.మంథనిలో ఉన్న బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జే.బి.ఎస (జూనియర్ బాయ్స్ స్కూల్) లో కాంపౌండ్ వాల్, కిచెన్ షెడ్, టాయిలెట్స్ వంటి పనులు నెలన్నర రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏఈ పీఆర్ అనుదీప్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 11రెవెన్యూ గ్రామాల్లో ప్రశాంతంగా ముగిసిన రెవిన్యూ సదస్సులు

**-మండల వ్యాప్తంగా 2589దరఖాస్తుల స్వీకరణ -60శాతం సాదాబైనామా దరఖాస్తులు**

**-ఆగస్టు 15లోపు విచారణ చేసి చర్యలు**

**- విలేకరుల సమావేశంలో చిగురుమామిడి తహశీల్దార్ ముద్దసాని రమేష్ వెల్లడి..**




**చిగురుమామిడి జూన్ 20(ప్రజా జ్యోతి):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులు శుక్రవారంతో మండలంలో విజయవంతంగా ముగిసాయి.ఈనెల మూడు నుండి 20వరకు మండలంలోని 11రెవెన్యూ గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులను తహసిల్దార్ ముద్దసాని రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా 2589దరఖాస్తులను భూసమస్యలు ఉన్న రైతుల నుండి స్వీకరించినట్లు తెలిపారు. ఇందులో దాదాపు 60శాతం దరఖాస్తులు సాదాబైనామ కోసమే రైతులు దరఖాస్తు చేసుకున్నారని తహసిల్దార్ పేర్కొన్నారు. రైతులు ఇచ్చిన దరఖాస్తులను ఆగస్టు 15లోపూ మోకపై విచారణ జరిపి,రెవెన్యూ రికార్డుల్లో పరిశీలించి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.భూ సమస్యలు ఉన్న రైతులు రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తు చేసుకోపోతే ఈనెల 23నుండి తాహాశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరిస్తామని చెప్పారు.రైతులు ఎవరు ఆందోళన చెందనవసరం లేదని దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని,మీ సేవల ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఉల్లంపల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 106 దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. భూభారతి రెవెన్యూ సదస్సులు విజయవంతంగా ముగిసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి తహసిల్దార్ రమేష్ ధన్యవాదాలు తెలిపారు. రైతులు ఇచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు రెవెన్యూ యంత్రాంగం నిరంతరం పనిచేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,డిప్యూటీ తాసిల్దార్ తాడ స్వరూప రాణి,ఆర్ఐ అరుణ్, రైతులు కానవేని శివకుమార్,జేరిపోతుల శ్రీనివాస్,కొత్త తిరుపతి,రెవిన్యూ ఉద్యోగులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేర పరిశోధన దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలి

**ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి**

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,**



**సుల్తానాబాద్ జూన్ 20 (ప్రజా జ్యోతి):**
ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు సత్వరమే స్పందించాలని,పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంచే విధంగా విధులు నిర్వర్తించాలని రామగుండం పోలీస్ కమిషనర్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు,ప్రధాన రోడ్డు మార్గంలో రోడ్డు ప్రమాదాల నివారణ కై రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో హెచ్చరిక సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని, కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ సబ్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... నేర పరిశోధన దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలి నిందితులకు తప్పనిసరిగా శిక్షపడేందుకు ఈ సాక్ష్య యాప్ ద్వారా విచారణ, దర్యాప్తు సమయంలో లభించిన భౌతిక సాక్షాలు ను ఫోటోగ్రఫీ వీడియోగ్రఫీ ద్వారా సేకరించి సాంకేతిక పరిజ్ఞానంతో ఈ సాక్ష్యం లో అప్లోడ్ చేయడం ద్వారా భవిష్యత్తులో ఇలాంటి అవకతవకలు ఇబ్బంది జరగకుండా నిందితులకు శిక్ష పడే అవకాశం ఉంటుందని తెలిపారు. పోలీస్ స్టేషన్ కు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు. నీజాయితీ తో పనిచేయాలని, పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట లకు భంగం కలిగించే విధంగా వ్యవహారిస్తే చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనర్ చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్, ఏసీపీ జి. కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ శ్రవణ్ కుమార్, సర్కిల్ ఎస్ఐ లు, సిసి హరీష్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ బండి సంజయ్ సహకారంతో పలు గ్రామాల్లో బోరు బావులు

**జమ్మికుంట, జూన్20( ప్రజాజ్యోతి ):**
కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సహకారంతో జమ్మికుంట మండలంలో నీటి ఎద్దటి ఉన్న గ్రామాలలో బోర్ బావులు వెపించమని బిజెపి ఓబీసీ మోర్చా కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జమ్మికుంట మండల పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు సంపెల్లి



సంపత్ రావు తెలిపారు. మండలంలోని శాయంపేట, గంగ్రపల్లి, శంభోంపల్లి, పాపక్కపల్లి, బిజిగిరి గ్రామాలలో, రామన్నపల్లి ప్రాథమిక పాఠశాలలో వెపించమని భవిష్యత్ లో బోర్లకు మోటర్లు ఫిట్టింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు.

